# మేస్టారు



★ రచన : వాహిని ★

"మేస్టారు! మేస్టారు...!" పరుగుతో వస్తూనే పిల్చాడు మధు.

ఆఁ... ఆఁ... నేనిక్కడనోయ్...! యిలారా! అన్నాడు వంట గదిలోంచే మేస్టారు.

ఏంటి విశేషం పెళ్ళి సంబరమంత హడావుడి పడ్తూ వచ్చావ్? నవ్వుతూ మధువైపు చూడకుండా కే స్టౌవ్‌లో గ్యాస్ కొడుతూ అన్నాడు మేస్టారు.

"అవును నా పెళ్ళి నిశ్చయమయింది" సంతోషంతో మొహానికిపట్టిన చెమటల్ని కర్‌చీఫ్‌తో తుడుచుకుంటూ అన్నాడు.

"భలే! భలే! ఆడదిక్కులేని నాలాంటివాళ్ళకు వారంరోజులవరకు వంటచేయడం తప్పినట్లేనోయ్! యింకేం...!" అంటూ నవ్వుతున్న వాడల్లా మధువైపు తిరిగాడు. మధు మొఖంలో హాస్యం తాలూకూ రూపురేఖలు దృగ్గోచరం కాకపోవడంతో నవ్వాపుచేసి ఆశ్చర్యపోయాడు మేస్టారు.

"నిజం మేస్టారు! హాస్యాలాడ్డం లేదు"

మేస్టారు సీరియస్‌గా మొఖంపెట్టి "ప్రొద్దున చెప్పలేదేం?" అన్నాడు నిర్లిప్తంగా.

"నాకూ మధ్యాహ్నమే తెలిసింది మేస్టారు!"

"అమ్మాయి ఎంతవరకు చదివిందేం? నీకు నచ్చిందా?"

"ఏమో నాకు తెలీదు మా అమ్మా నాన్న చూసారట బాగానేవుందట"

"నీ వొప్పుకొన్నావా"

మేస్టారువైపు మధు ఆశ్చర్యంతో క్షణంలో సగం సేపు చూసి "అదేం మేస్టారు! మా అమ్మా నాన్నలకు నచ్చిన సంబంధం వరకట్నం ఇరువై వేలిస్తారట యింకేం?"

"ఊ విషయం ఎప్పుడు నిర్ణయమయింది?"

"మూడు రోజుల క్రితమేనట"

"అయితే ఆనాడే మీ అమ్మా నాన్న ఆ విషయం నీకు చెప్పలేదా?"

"లేదు! ఆ విషయం కూడా మా చెల్లాయ్ చెప్పింది"

"లేకపోతే నీ పెళ్ళినాటి వరకూ నీ పెళ్ళి సంగతి తెలిసేది కాదన్నమాట అంతేనా" మేస్టారుగారి గొంతులో నీకు మీ యింటిలో నీ విలువ యింతేనా? అనే హేళన ధ్వనించింది.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"మీ అమ్మా నాన్న నిర్ణయమే నీ నిర్ణయమా?"

"అవును మేస్టారూ!"

"ఇంతకూ పెళ్ళిచేసుకునేది నీవా? మీ నాన్నా?", కోపంగాను, వ్యంగ్యంగాను అన్నాడు మేస్టరు.

వారి అకారణ కోపానికి కొంచెం హడలిపోయి మాట్లాడకుండానే వూరకున్నాడు మధు. స్టౌ పైనుం డికాక్షన్ సుయ్...సుయ్ మంటూ పొంగిపోయింది. మేస్టారు చప్పున స్టౌ గ్యాస్ తీసివేసి, డికాక్షన్‌తో

పాలు పోసి రెండు కప్పుల్లోకి వొంపి ఒక కప్పు మధు కిచ్చి, మరో కప్పు తనూ తాగాడు. అంతసేపూ ఎవరూ మాట్లాడుకోలేదు.

ఎప్పుడూ నవ్వుతూండే మేస్టారు ఆ అకారణ కోపం మధుకి అర్థంకాలేదు. బిక్క మొఖంతో నిల్చున్నాడు వారి మౌనగంభీరవదనం చూసి మరీ భయపడిపోయాడు.

వంట గదిలోంచి వెలికివచ్చారు. మధు అతన్ననుసరించాడు. ఇంటిలో ఒకవైపు ఒక టేబుల్ దాని ముందో కర్రకుర్చీ, దాని ప్రక్క మరో కుర్చీ తప్ప మరేమీ లేవు. టేబుల్ ప్రక్కన గోడకు పెద్ద అలమారాలాంటి కిటికీ వుంది. పుస్తకాలు పెట్టుకోడానికి. అందులో ట్యూషన్‌కువచ్చే పిల్లల పుస్తకాలు పడివున్నాయి. టేబుల్‌ముందు కుర్చీలో కూర్చున్నారు ఎప్పటిలా. ప్రక్కన కూర్చోడానికి మధుకి భయమేసి అలాగే నిల్చున్నాడు టేబుల్‌పై చేతి గోటితో గీతలు గీస్తూ.

“మధు నిల్చున్నావేంటిరా! కూర్చో” అని కుర్చీ చూపించినా “నేను కోపం తెచ్చుకున్నానని బాధ పడుతున్నావా?” ఆ గొంతులో యిదివరకటి కోపం మచ్చుకయినా లేదు. దాని స్థానంలో ఏదో విషాదం లాంటిది పేరుకుపోయినట్లు మధుకి తోచింది.

“అబ్బే! అదికాదు!...” అని ఏదో చెప్పబోయిన మధుకి గొంతులోనే ఆగిపోయాయి ఆ మాటలు.

“మధు! నేను నీకేమవుతాను” మార్దవంగా అడిగాడు మేస్టారు. అనుకోకుండా వేసిన ప్రశ్నకు అమితాశ్చర్యమొంది “అదేం మేస్టారూ! అలా అంటారు. గురువులు, ఆప్తులు, నా శ్రేయోభిలాషులు, తండ్రిలాంటి వారు”

“మిత్రున్ని కాదన్నమాట” అని నిట్టూర్చాడు మేస్టారు.

‘అని అన్నానా?’ ఇబ్బందిగా నొచ్చుకున్నట్లన్నాడు.

‘నిన్నొక మిత్రునిగా భావించుకుని నిన్నొక నూతన వ్యక్తిగా, సంఘంలోని వ్యక్తులకంటె ఏదో మాటల్లో వ్యక్తంచేయలేని విలువ నీకు ఆపాదించాలనుకున్నాను, సమాజ సంస్కర్తగా తీర్చి దిద్దాలనుకున్నాను కాని

TRADE MARK
Panju TEX
సాటిలేని
పంజుటెక్స్
Pలిటెక్స్ హీరో
హాంక్‌కాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుపూరు-638602.

కాలం దాటిపోయిందని యిపుడే తెలిసింది’ విరక్తిగా అన్నాడు.

‘మీ మాట ఎప్పుడైనా కాదన్నానా మాస్టరూ?’

‘అవును కాదనలేవు ఆ తత్వంవల్లనే మీ నాన్న చేస్తున్న పనిని తెలుసుకోలేకపోతున్నావు’

‘మీరు యివాళ క్రొత్తగా మాట్లాడుతున్నారు నాకేమీ అర్థంకావడంలేదు’

‘అందుకే నేనింతగా బాధపడుతున్నది! పెద్దల మాట వేదవాక్కనే సూత్రాలనే జీర్ణించుకున్న నీకు యిలాంటివి తొందరగా అర్థంకావు. పెళ్ళంటే గట్టుపై వుండి చెరువులోని కొమ్ముల బేరములాంటిది గాదు. నూరేళ్ళ పంట. ముందూ వెనకా ఆలోచించుకుని నిర్ణయానికి రావాలి. ఈ విషయంలో ఒక్కమారు తప్పటడుగువేస్తే జీవితాంతం అనుభవించాల్సి వుంటుంది. తర్వాత బాధపడి లాభంలేదు. మీ నాన్నకు నచ్చిన సంబంధం అని నమ్మి పెళ్ళిచేసుకుంటావు. అపుడు నీ కాపురం శుభమయం అవుతుందని నమ్మకమేమిటి? ఇరువై వేల కట్నం అంటే నీవు నీ భార్యకు అమ్ముడుపోయినట్లే కాదా! నీవు మీ నాన్నను ఎదిరించడం నా అభిమతం గాదు. కాని నీ పెళ్ళి విషయం నీ యిష్టా యిష్టాల ప్రమేయం లేదా? నీతో మీ తల్లిదండ్రులు సంప్రదించకూడదా? మొన్ననే నీ పెళ్ళి నిశ్చయమైతే నీతో మీవాళ్ళెందుకు చెప్పలేదు. నీవు వాళ్ళ మాట జవదాటవనే నమ్మకమె నీకు ఈ విషయం చెప్పకుండా చేసింది’

‘దాంపత్య జీవితం శుభమయం గాకుంటే మన మానవ మనగడకి అర్థం పరమార్థం అంటూ ఏమీ

వుండదు. అంతా శూన్య మనిపిస్తుంది. జీవితమంతా వుప్పులేనిపప్పులా చప్పగా వుంటుంది. లేదా ఈ మకిలి సమాజంలోనే మ్రగ్గిపోవాలనే వుంటే, ఈ కుసంస్కారంలోనే క్రుళ్ళిపోవాలనుంటే డబ్బుకు కక్కుర్తిపడి అమ్ముడు పోవాలనే వుంటే తర్వాత నీ యిష్టం' మాస్టరుగారి కంఠం తారస్థాయినందుకోబోయి మళ్ళీ ఒకేసారి శాంతానికొచ్చి—

మధు! నేనిలా అంటున్నానని బాధపడుతున్నావా? కాలం మారిందని అంటారందరూ...కాని వరకట్నాలు, బేరాలు, అలకలు, నిష్ఠురాలు—అన్ని అలాగే! అసలు మారిందేమిటి! ఉ వరకట్నాలవల్లా, బేరాలువల్లా మధ్య తరగతి కుటుంబీకుల కెంత యిబ్బందో తెలుసా! రొమ్ములపై కుంపటిలా, గొంతుపై గొడ్డలిలా వున్న వయసులోనున్న కూతుర్ల పెళ్ళిచేయలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ తండ్రులూ వున్నారు. మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టిన శిశువు స్త్రీ అంటేనే వాళ్ళకి వీపుపై వుప్పు బస్తా మోయడం ఆరంభమయిందన్నమాట!... యిదెంత న్యాయం? అసలు సంఘం యిలా ఎందుకు మారింది. అందుకే అన్నారు చలంగారు 'సంఘానికి నీతినిగురించి భావాలు తప్ప నీతిలేద'ని. సంఘాన్ని సంస్కరించడమన్నా వుద్ధరించడమన్నా మీలాంటి యువకులు ముందుకువచ్చి వరకట్నాలు తీసుకోకుండా, మీకు నచ్చిన అమ్మాయిని, ఆమెతో సుఖపడగలననే నమ్మకం కుదిరి పెళ్ళిచేసుకుంటే సంఘాన్ని సంస్కరించిట్టే అని ఒక దీర్ఘ నిట్టూర్పు విడిచారు మాస్టరు.

అప్పటికి చీకటిపడింది. మధు కిరోసిన్ లాంపు ముట్టించి టేబుల్‌పై పెట్టాడు. లాంపు వెలుగులో మేస్టారుగారి మొఖం వయస్సు తెచ్చినముడతల్లో విషాదం, ధైర్యం కొట్టొచ్చినట్లు కన్పడుతోంది, మధు హృదయాన్ని ముల్లుతో కెలికినట్లయింది, మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు.

బాబు నీ పెళ్ళి విషయం తెలిసినుండీ ఎట్లాగో గొంతులో చేదుతాచ్చాట్టాడినట్లూ ఎనమిది సంవత్సరాల క్రిందట (అంటే నేను ఇచ్చటకి రాకపూర్వం) విషా

(26_వ పేజీ తరువాయి)

తట స్థపడ్డవాణ్ణి పెళ్ళిచేసుకోవాలి. అంటు ఓ ఉచిత సలహా వెసిరేసి కాలరు సర్దుకున్నాను, మంచిదండి ఇంక వెళ్తాను అంటు లేచింది. నేను లేచి నిలబడ్డాను, ఏవండి అడగడం మరిచాను మీరు ఎవరండి, ఈ వూరేనా, ఏంచేస్తున్నారు అంటు అడిగింది. నేనూ ఒక ఆఫీసులో గుమస్తాగా పనిచేస్తున్నాను, ప్రస్థానీకి నాదీవూరె, నాకు కథలు వ్రాసె అలవాటుంది. అందుకని, ప్రశాంత వాతావరణం కోసం ఏదైనా ప్లాటు దొరక్కపోతుందా అని వస్తానండి, ఈరోజు వెళ్ళిపోయేసరికి మీరు అగుపించారు. మరి మీరు ఇంటికి వెళ్ళాలి, అలాగె వెళ్తానండి. ఇద్దరం రోడ్డువరకు నడిచివచ్చి ఆ తర్వాత చెరోవైపు వెళ్ళిపోయాం.

ఎల్లప్పుడూ...

★ ★

- సిల్వర్ స్టార్ -

బనియన్లనే ఉపయోగించండి.

—: తయారించువారు :—

Silver Star Hosiery Mills

TIRUPUR - 638601.

దం, ఆవేదనా మళ్ళీ నా హృదయంలో పేరుకు పోయింది. అది నీతో చెప్తేగాని నాకు శాంతుండదు. నీవు సహృదయంతో శిష్యునిగా కాకుండా స్నేహితునిగా భావించుకుని అర్థంచేసుకుంటావనే నమ్మకం నాకుంది అందుకే చెపుతున్నాను.

★ ★ ★

రుక్మిణి నాకు లక్ష్మి యిచ్చిన కానుక. లక్ష్మి ఎవరో గాదు నా భార్య. జన్మతోనే తల్లి ప్రేమకు కరువయిన నా చిట్టి తల్లిని తల్లీదండ్రీనయి పోషించాను. రుక్మిణి నా కెలాంటి దంటే నా జీవితం ఒక కిరోసిన్ దీపం బుడ్డీ అనుకుంటే దీపంలాంటిది నా చిట్టితల్లి. ఆమెను వెలిగించడానికే నాలోని సారాన్ని మిగుల్చుకున్నాను. రుక్మిణి లేంది నా జీవితం లేదు. రుక్మిణికి అందరి తండ్రుల్లా గాకుండా అన్నింటిలోనూ సంపూర్ణ స్వాతంత్ర్య మిచ్చాను. ఏది కావాలన్నా నిమిషాల్లో తెచ్చేవాణ్ణి. రుక్మిణి నవ్వులోను, ప్రతి కదలికలోనూ నా భార్య లక్ష్మి కన్పిస్తుండేది.

అవుడు నేను టీచర్ గానే వున్నాను కాని ట్యూషన్స్ చెప్పేవాణ్ణిగాదు. ఒకనాడు—అవూరు మోతుబరి తన తొమ్మిదేళ్ళ కుమారుణ్ణి వెంటబెట్టుకు 'మా అబ్బాయికి ట్యూషన్ చెప్పు తగినమామూలిస్తా' నన్నాడు. ఆ అబ్బాయి చామనచాయ రంగయినా, అమాయకంగా చాపల్లా (స్త్రీలా) తిరిగే కళ్ళు, చాల అందంగా వున్నాడు. అతని పేరు ఆనంద్. అతన్ని చూసి రుక్మిణికి సరయిన స్నేహమని తోచి ట్యూషన్ చెప్పడానికి ఒప్పుకున్నాను. నేననుకున్నట్లుగానే రుక్మిణి, ఆనంద్ ల స్నేహం దినదినపు వర్ధమానమై, ఒకరికొకరు ఒకనాడు కలుసుకోకపోయినా పెద్ద హైరారానా పడేవరకొచ్చింది.


ఆనంద్ ఏది చెప్పినా తొందరగానే అవగాహన చేసుకునేవాడు. చురుకైన కుర్రాడు, ప్రతి క్లాలోను మొదటివాడుగా వచ్చాడు.

పది వసంతాలు కాలగర్భంలో కలిసిపోయాయి.

ఆనంద్ ఇంటర్మీడియట్ ఫైనల్. రుక్మిణి ఎస్.ఎస్.సి. ఆనంద్ నీలాగే మా యింటిలోనె పడుకునేవాడు. టేబుల్ పై దీపంబెట్టుకుని ఎదురెదుగా కుర్చీలేసుకుని ఒకరినిమించి ఆలస్యం మరొకరుచేస్తూ పోటీపడి చదువుకునెవాళ్ళు.

ఆనంద్ తండ్రి అగ్నిహోత్రునిలాంటివాడు. ఆనందును ప్రతిదానిలోను నిర్బంధించేవాడు. పిక్చర్ చూస్తానంటే చస్తే డబ్బుయిచ్చేవాడు కాదుటపాపం ఆనంద్ నాతో అమాయకంగా చెప్పుకునెవాడు. ప్రతి సినిమాకు డబ్బిచ్చి రుక్మిణి, ఆనందులను పిక్చర్ కి ఒంటరిగానె పంపేవాణ్ణి. వాళ్ళిద్దరూ నాకు రెండు కళ్ళు.

అప్పుడప్పుడు కీచులాడుకునెవారు. గిల్లికజ్జాలు


మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు

సాంతి డైమండ్స్

రసాయనిక వజ్రాలను తయారించుటలో ప్రసిద్ధి చెందియున్నాము.

వివరములకు :—

బి. కె. ఎన్. కన్నన్ & బ్రదర్స్

నెం. 37, పెద్ద సౌరాష్ట్ర వీధి : తిరుచిరాపల్లి-620008.

పెట్టుకునేవారు. తర్వాత ఏడ్పులు, అలకలు, నవ్వడాలూను.

ఒకసారి నేనింటి కెళ్ళేసరికి చీకటిపడింది. ఆనంద్ వచ్చాడు. కాని ఆనాడు ఎప్పటిలా యిరువురు నవ్వుతో లేరు. అంతవరకు ఏడ్చినట్లు వాళ్ళ మొఖాలే చెపుతున్నాయి, ఒకమాట మంతి లేకుండా ఎడ మొఖం పెడమొఖంతో ఎదురెదురుగా కుర్చీలో కూర్చున్నారు. నాకు గుండెలో ముల్లు గుచ్చుకున్నట్లయింది. నేను కారణ మేమిటని ఆరాతీస్తే అసలు విషయం ఏడుస్తూ యిరువురూ పోటీపడి చెప్పారు. అందులో ఏమీలేదు. ఆనంద్ రుక్మిణికి సైన్స్‌నోట్స్ వ్రాసిచ్చాడట. వాట్ని రుక్మిణి స్కూలుకు తీసికెళ్ళి వాళ్ళ టీచర్‌కి చూపించిదట. టీచర్ 'ఎవరు వ్రాసారంటే మా ఆనంద్' అని గర్వంగా చెప్పిందట. 'బాగానే వ్రాసాడు తెలివిగల కుర్రాడ'ందట టీచర్. రుక్మిణికి తన్నే మెచ్చుకున్నట్లు సంతోషపడి, యింటికి రావడంతోనే ఆనంద్ కలిస్తే చెప్పిందట. టీచర్ ఆనంద్‌ను మెచ్చుకున్న సంగతి. ఆనంద్ ముందే వచ్చేంత బిడియస్తుడు. అందునా మెచ్చుకున్న వ్యక్తి స్త్రీ ఆయె. మొదట సిగ్గుతో మెలికలు తిరిగిపోయి తర్వాత కోపంగా 'ఆ నోట్సు స్కూల్ కెందుకు పట్టుకెళ్ళావ్? అందుకే వ్రాసిచ్చానా' అన్నాట్ట అంతే రుక్మిణితో వచ్చేసింది తంటా. ఏడుస్తూ కూర్చుదట. ఆ ఏడుపు చూసిన ఆనంద్ హైరానాపడిపోయి బాధపడి బ్రతిమిలాడ్డం మొదలెట్టాడట. కాని రుక్మిణి మొండికేసి 'నీతో మాట్లాడను పో' అందట. దానితో ఆనందుకి దుఃఖమాగక తనూ ఏడ్చాట్ట. యిదీ సంగతి. తర్వాత నేనే రాజీ కుదిర్చి ఎప్పటివలె వాతావరణాన్ని మార్చాను.

అప్పటినుండి వాళ్ళిరువురు ఎపుడూ కీచులాడుకున్నట్టు కన్పించలేదు. అన్యోన్యంగా వుండేవాళ్ళు. వాళ్ళమధ్య ఉన్నతమయిన స్నేహమేతప్ప ప్రేమకూడా వుండొచ్చునన్నే దుగ్ధ నాకు లేకపోలేదు. అందుకే ఒకనాటి రాత్రి రూములోకి పిల్లిలా వెళ్ళాను ఏం చేస్తున్నారా? ఇంతసేపని. నేను వెళ్ళేసరికి పుస్తకాలు తెరచి పట్టుకుని ఒకరిపైవొకరు తదేక దృక్కులతో చూసుకుంటూ నవ్వుకుంటున్నారు. నన్ను చూసి గతుక్కుమని ఎప్పటిలా చదివినట్లు నటించడం మొదలెట్టారు. నేను పూర్తిగా దగ్గరికి వెళ్ళాను. పుస్తకాలను వారికే చూసాను. యిరువురూ పుస్తకాలు క్రింది మీద పట్టుకుని చదువుచున్నారు. నాకు నవ్వాగలేదు, నవ్వాను. నా నవ్వును చూసి వారు వుక్కిరిబిక్కిరి అయి వాళ్ళ పుస్తకాలు చూసుకున్నారు. ఆనంద్ సిగ్గుతో విధిలేక నవ్వాడు. రుక్మిణి అత్తి పట్టాకయిపోయి తన రూములోకి మెల్లగా జారుకుంది.

తర్వాత రుక్మిణి, ఆనందుల అభిప్రాయం తెలుసుకున్నాను. నేనానాడు ఎంత సంబరపడ్డానో, ఎంతటి తృప్తినిపొందానో చెప్పటానికి భాష చాలదు. రుక్మిణికి దగిన భర్త ఆనంద్ తప్ప మరో వ్యక్తి నా వూహాలో లేదు, వున్నా నాలాంటి టీచర్ ఆనంద్‌లాంటి అల్లుడ్ని కట్నమిచ్చి కూతురి వివాహం చేయలేడు.

కాని నా ఆశలన్నీ ఆడియాసలయ్యాయి, వున్నతమయిన శిఖరాలపైనుండి అగాధంలోకి ఎవరో నెట్టారు. నా రెండు కళ్ళలోంచి ఓ కన్నుపోయినట్లనిపించింది.

తీర్థయాత్రలకంటూ ఆనంద్ వాళ్ళు సకుటుంబ సమేతముగా వెళ్ళారు, వారంరోజులు తిరక్కముందే ఆనందునుండి లెటర్ వచ్చింది.

'క్షమించండి మేస్టారు! మేము తీర్థయాత్రలకని బయలుదేరింది కాలక్షేపానిక్కాదు, పుణ్యంకోసంకాదు నా పెళ్ళికోసం. మా నాన్న సంగతి మీకు తెలును, ఇరువైఐదు వేల కట్నం పుచ్చుకుని మా నాన్న నాకో గుదిబందును మెడకు తగిలించుచున్నాడు, అబ్బ! ఆవిడ్ని చూస్తేనే నాకు భయం, నల్లగా హిడింబాకారం. ఓ కాలువంకరకూడా, నాన్నకు కావలసింది




డబ్బని యిప్పుడే తెలిసింది. నేనెంత బాధ, ఆవేదనా అనుభవిస్తున్నానో ఆ భగవంతుడికే తెలియాలి. నాన్నను ఎదిరించే శక్తి నాకు లేదు, రుక్మిణికి అన్యాయం చేయడం మనస్సంగీకరించదు, రెంటిమధ్య నేను నలబిలమయిపోతున్నాను, త్రిశంకు స్వర్గం అంటే యిదే కాబోలు, రుక్మిణికి నాకంటె అన్నింటిలో ఎక్కువ యోగ్యతగల భర్త దొరక్కపోడు, ఎక్కడున్నా రుక్మిణి క్షేమాన్ని కోరుకుంటూ భగవంతుణ్ణి' అని వుందా వుత్తరంలో.

ఈ సంగతి మొదట రుక్మిణికి చెప్పలేదు, రుక్మిణి 'ఆనందు యింకా రాలేదేమిటి అని' దిగులుగా యింకా దేవాలయాలను సందర్శించడం కాలేదేమోననే సాకుతో సంభాషణ మార్చేవాణ్ణి. రాత్రి సమయాల్లో నిద్ర పట్టేది కాదు, నిశ్శబ్దంగా ఏడ్చేవాణ్ణి. ఈ విషయాన్ని ఎన్ని రోజులని కడుపులో దాచుకుని నిగ్రహించుకోగల్ను? రెండు నెలలతర్వాత చెప్పాను, అంతే! రుక్మిణి కుప్పలా కూలిపోయింది, ఆనాటి రాత్రే ఆత్మహత్య చేసుకుంది—'యిలాంటి అన్యాయం ఏ స్త్రీకీ జరక్కూడదు నాన్న, నేను నిలువనా మోసపోయాను, దగాపడ్డాను స్త్రీకి జరక్కూడందే జరిగిపోయిందినాన్న! అని చీటి రాసి.

నేను ఆనందును నమ్మాను మంచివాడనుకున్నాను. కాని ఆ మంచే వ్యక్తిని అనైచ్యానికి పాల్పడ్డానికి పూతనియ్యొచ్చు. అందుకే అలా మోసంచేసి ప్రక్కకి జరిగాడు.

ఆనాడే ఆనందువచ్చి బావురుమన్నాడు. ఆనందుపై కోపం, ఆక్రోశం వచ్చింది. గొంతుపిసికి చంపుదామనుకున్నాను. కాని ఆ అమాయక ముఖం, ఆ కళ్ళలోనిదైన్యం అబ్బ...! మధూ యింకా జ్ఞాపకమే వుంది అని మేష్టారు దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు. బావురు మన్నారు చిన్నపిల్లాడిలా.

'మేష్టారు...మీరా ఏడ్వడం...' మధుకి అప్రయత్నంగానే కళ్ళమ్మట నీళ్ళు కారాయి.

సర్వస్వాన్ని కోల్పోయిన నాకు లోకమే శూన్యమనిపించింది. రుక్మిణిలేని జీవితం నాకెందుకు? నా జీవితంలోకి వెలుగులు ప్రసరించే దీపం ఆరిపోయింది. నా జీవితమనే దీపము బుడ్డీలో కిరోసిన్ అయిపోయింది. అందుకే జీవితం ఎదురుదెబ్బలకు తట్టుకోలేక లోకంలోని అసమర్థలు, అజ్ఞానులు చేసేపనే నేనూ చేయడానికి పూనుకున్నాను.

కాని వెంటనే విచక్షణాజ్ఞానం మేల్కొంది. ఆనందుది ముమ్మాటుకీ తప్పుకాదు. పది సంవత్సరాలుగా నా శిష్యుడై వుండి, నా సావాసంలో లోకజ్ఞాన శూన్యుడై, ఆలోచనా రహితుడై, ఒక పుస్తకాల జ్ఞానంతప్ప, సమాజంలోని అవకతవకలు ఆనందుకి తెలియకపోవడం... నేనెంతో నొచ్చుకున్నాను సిగ్గుపడ్డాను. సమాజంలోని గురువు బాధ్యత తెలుసుకున్నాను. వెంటనె బయలుదేరాను. వుద్యోగానికి రాజీనామా చేసి, మొదట అక్కడే వుందామనుకున్నా


## కావలెను

మా ప్రఖ్యాతి చెందిన జంకాళాలు, బెడ్ షీట్లు, శర్టింగ్సు, లుంగీలు, ధోవతులు, టవల్సు మొదలైనవాటికి ఆర్డర్లు పొందుటకై కమిషన్ పద్ధతిమీద ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

Estd. 1940 Phone : 244

**The Dhanalakshmi Industrials, Bhavani-638302.**

కాని ఇంటిలో ప్రతి వస్తువులో, ప్రతిదానిలోకూడా రుక్మిణి నాతో మాట్లాడుతున్నట్లె అనిపించింది. అక్కడుంటె పిచ్చెక్కుతుందేమోనని సరాసరి ఈ వూరు వచ్చాను. ట్యూషన్స్ అయినా చెప్పుకు బ్రదుకుదామని.

కొన్నాళ్ళ తర్వాత ఆనందు కలిస్తే అడిగాను ఆనందు కాపురం సంగతి. ఆనందు ఏ పనీ చేయదట, ఏదయినా పనిచేస్తె 'ఏమండోయ్! పనిచేయడానికి గాలేదిక్కడకు' అంటుందట. పెళ్ళయిన రెన్నెల్ల నుండే పోరుపెడ్తుందట ఆనందును తండ్రితో విడిపొమ్మని. విడిపోతాని ఆనందంటే, నీవు విడిపోతేగాని నీతో కాపురం చేయను అని తల్లిగారింటికి చెక్కేసిందట. ఆనందు కాపురం మున్నాళ్ళ ముచ్చటయింది. అటు ఆనందు సుఖపడలేదు, ఇటు రుక్మిణి జీవించలేదు. కారణం ఎవరు?... నేనె...మధు... నేనె' మేస్టారు కళ్ళమ్మట నీళ్ళు కారుతూనె వున్నాయి మధు మనస్సు కలతావికలమయిపోయింది. మాస్టారుపై చెప్పలేని జాలేసింది దుఃఖ వచ్చేసింది.

నే నిచ్చటికివచ్చి ఎనమిది సంవత్సరాలవుతుంది. ఎంతోమంది వచ్చారు ట్యూషన్కు గాని నాకు నచ్చిన వ్యక్తివి నువ్వే. నీలో ఆనందును కూడా చూసుకుంటున్నాను. నేననిమితంగా అభిమానించే నీలోకూడా అజ్ఞానాన్ని పోగొట్టలేకపోయానంటే!...'

'వద్దు! మేస్టారూ! వద్దు యింకేమీ చెప్పొద్దు. మీరు నిండు కుండలాంటివారు. మీలో యింతటి అగ్నిపర్వత్వం యిమిడివుందని వూహించలేకపోయాను, అంతా అర్థమయింది. మీలాంటివారు సమాజంలో వంద టీచర్లకి పదిమందున్నా చాలు చాగుపడుతుంది. నాయుద్దేశ్యం మార్చుకున్నాను. ఇక నేను పెళ్ళనేది చేసుకుంటే...'

ఆవేశపడకు మధూ! నేను కోరేదల్లా నీ జీవితం ఆనందు జీవితంలా కాకూడదు. నీ కాళ్ళపై నీవు నిలబడగల్గిన్నాడే, స్వతంత్రాలోచనా శక్తి పొందిన్నాడే నీకు వచ్చిన అమ్మాయిని పెళ్ళిచేసుకో—వరకట్నాలు కానుకలు తీసుకోకుండానె. అప్పుడు నేను తృప్తిపడతాను, సంతోషిస్తాను.

'అవును మేస్టారు! అజ్ఞానంలోవున్న నాకు కనువిప్పు కల్గించారు. ఇప్పుడెంతో సంతోషంగా వుంది. ఇప్పుడే వెళ్ళి మా నాన్నకు నా నిర్ణయము చెప్పేస్తా' అంటూ చీకటిలోకి కల్సిపోయాడు, మేస్టారు పిలుస్తున్న ఆగకుండా మధు.

★

ప్రేయసి :—నాకోసం నువ్వు ఏమైనా చేయగలవా?

ప్రియుడు :—తప్పకుండా! చివరకు ప్రాణమివ్వమన్నా ఇస్తాను.

ప్రేయసి :—వేగంగా పరుగెత్తగలవా?

ప్రియుడు :—ఓ! రాకెట్లా పరుగెత్తగలను.

ప్రేయసి :—అయితే త్వరగా పరుగెత్తు.

ప్రియుడు :—(అర్థంకాక) ఎందుకూ?

ప్రేయసి :—అదిగో మా నాన్న చేతిలో కర్ర.

—వి. నారాయణ, మిట్టపల్లి.


★ ★ ★

రామారావు :—షాపువానితో, ఏమండి విడాకులున్నాయండి?

షాపువాడు :—అయ్యో విడాకులా? అది కోర్టులో కదండి!

రామారావు :—అది కాదయ్యా విడి అడ్డాకులుగా వుందా అని అడిగాను.

—ఆర్. వామనమూర్తి, ధారపాలెం.



మీ శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు